## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 100 | volume: 1, Issue: 100 | శనివారం 08 నవంబర్ 2025 పేజీలు : 8 వెల :


## జూబ్లీహిల్స్‌లో వడ్డెరల శక్తి ప్రదర్శన

- ప్రజాపాలన తెచ్చాం...
- ఉపఎన్నికలతో అభివృద్ధికి కొత్త వేగం...
- నవీన్ యాదవ్ గెలుపుతో 4 వేల ఇందిరమ్మ ఇండ్ల హామీ...
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...




హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న వేళ, బోరబండలో నిర్వహించిన వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం కాంగ్రెస్‌కు ఊపు తీసుకొచ్చింది. వేలాదిగా వడ్డెర కుటుంబాలు హాజరై నవీన్ యాదవ్‌కు గెలుపు ఖాయం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. సభా ప్రాంగణం ప్రజాస్వామ్య నినాదాలతో మార్మోగగా, వడ్డెర సంఘం నాయకులు ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడం విశేషం. సమ్మేళనానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు అనసూయ దనసరి (సీతక్క), మహమ్మద్ అజారుద్దీన్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, వడ్డెర సంఘాల ప్రముఖులు, స్థానిక నేతలు హాజరయ్యారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ పొంగులేటి, గత పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పదేండ్లు పేదలను విస్మరించిన రావణాసుర పాలనను గద్దె దించి, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం పదవిలోకి వచ్చిన తర్వాత సమానత్వంతో పాలన సాగిస్తూ, సంక్షేమాన్ని ఇంటికింటికి అందిస్తోంది" అని వ్యాఖ్యానించారు. నవీన్ యాదవ్ ప్రజలకు చేరువైన నాయకుడని పొంగులేటి కొనియాడారు. "గత మూడుసార్లు ఎన్నికల్లో ఓడినప్పటికీ ప్రజలను విడిచిపెట్టలేదు. ప్రాంతంలోనే ఉండి పేదల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజాభిమానాన్ని సంపాదించారు. స్థానికుడు, యువకుడు, సేవాభావంతో పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్‌ను ఈసారి గెలిపించడం జూబ్లీహిల్స్ ప్రజల బాధ్యత" అని పిలుపునిచ్చారు. ఉపఎన్నికల అనంతరం అమలు చేయబోయే ప్రణాళికలను కూడా ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ ఇండ్లలో అర్హులైన పేద వడ్డెర్లకు ప్రాధాన్యతనిస్తూ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం పత్రాల మీద కాకుండా, ఇంటి కలను నిజం చేసే విధంగా ప్రభుత్వం పారదర్శకంగా పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ పరిధిలో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ చర్యలను ఆయన వివరిస్తూ, 18 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేశామని, మరో 19 వేల మంది పేర్లను చేర్చినట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వడ్డెరల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఉద్యోగాలు, విద్య, వృత్తి అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో వడ్డెర్లకు ప్రత్యేక అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "నవంబర్ 11న జరగనున్న ఉపఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేయడం ద్వారా పేదల భవిష్యత్తును బలపరచండి. ప్రజాప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలి. జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెడుతుంది" అంటూ పొంగులేటి పిలుపునిచ్చారు. సమ్మేళనం ముగిసిన తర్వాత మంత్రులు స్థానిక వడ్డెర కాలనీలను సందర్శించి కుటుంబాలతో మాట్లాడారు. వడ్డెర ప్రజల్లో కాంగ్రెస్‌పై గట్టి నమ్మకం నెలకొన్న వాతావరణం స్పష్టంచేసింది.

## వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు




న్యూఢిల్లీ : దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణంలా నిలిచిన జాతీయ గీతం వందేమాతరం 150ఏళ్ల సందర్భంగా రాజధాని ఢిల్లీలో ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ చారిత్రక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని, వందేమాతరం పారాయణం మధ్య దేశభక్తి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన "వందేమాతరం 150వ వార్షికోత్సవం కార్యక్రమం మనందరిలో కొత్త శక్తి, కొత్త స్ఫూర్తిని నింపుతోంది" అంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ తన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, "ఇవాళ జరిగిన ఉత్సవంలో పాల్గొనడం గర్వంగా ఉంది. వందేమాతరం భారత జాతిని ఏకం చేసిన గీతం. ఇది కేవలం పాట కాదు, దేశాన్ని లేచేలా ప్రేరణ" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు, సాంస్కృతిక సంస్థలు దేశభక్తి గానాలు, నృత్యాలతో సందడి చేశారు. వందేమాతరం రచయిత బంకిమ్ చందర్ చట్టోపాధ్యాయ జీవిత విశేషాలతో పాటు, ఈ గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సాహితీ ప్రముఖులు వందేమాతరం దేశ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో వందేమాతరం వివిధ భారతీయ భాషల్లో ప్రదర్శించగా, దేశ వైవిధ్యంలోని ఐక్యతను ప్రతిబింబించే విధంగా ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థుల భారీ గాన సమూహం స్వరాల్లో మారుమ్రోగిన వందేమాతరం, వేడుక వేదికను దేశభక్తి తరంగాలతో నింపింది. దేశవ్యాప్తంగా కూడా ఈ సందర్భంగా వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు నిర్వహిస్తూ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి. 150 ఏళ్ల తర్వాత కూడా దేశంలో ప్రతీ తరానికి ఈ గీతం ప్రేరణనిస్తుంది. ఈ తరహా వేడుకలు యువతలో జాతీయతాభావాన్ని మరింత బలపరుస్తాయని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## బీహార్ అభివృద్ధికి ఎన్డీఏ దృఢ పునాది: అమిత్ షా



పాట్నా : బీహార్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా వేగంగా నడిపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం బలమైన పునాది వేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తూ, ఆయన భగల్‌పూర్ జిల్లా బీహ్‌పూర్‌లో జరిగిన భారీ ప్రజాసభలో ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనుకబాటుతనం నుండి బయటకు తీసుకువస్తూ, శాసన పరిపాలనతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు దిశానిర్దేశం చేసిందని ఆయన స్పష్టం చేశారు. అమిత్ షా మాట్లాడుతూ బీహార్ ఇకపైనా అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రం అనే ముద్రతో ఉండబోదని, క్రీడలు, వైద్యం, పరిశ్రమలు, టెక్నాలజీ రంగాల్లో రాష్ట్ర రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. బీహార్‌ను స్పోర్ట్స్ సిటీగా, ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలతో మెడిసిటీగా, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు కేంద్రంగా, ఐటీ ఆధారిత మెగా టెక్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించిందని వివరించారు. యువతకు అవకాశాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, సాధారణ ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా అభివృద్ధి మోడల్ అమలవుతోందని చెప్పారు. ఇండీ కూటమి పాలనలో బీహార్ ఆగిపోయిందని, ప్రజలు ఇకపై వెనక్కి వెళ్లే అవకాశం ఇవ్వరని అమిత్ షా అన్నారు.

## 50 యుద్ధ విమానాలను మోసుకెళ్లగల 'ఫుజియాన్' ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌ను ప్రారంభించిన చైనా



బీజింగ్ : పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన అత్యాధునిక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'ఫుజియాన్' (టైప్-003)ను చైనా అధికారికంగా ప్రారంభించింది. హైనాన్ ద్వీపంలోని సైనిక నౌకాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ భారీ యుద్ధ నౌకను ఆవిష్కరించి పరిశీలించారు. చైనా రక్షణ రంగానికి ఇది చారిత్రాత్మక మైలురాయిగా భావిస్తున్నట్లు ప్రభుత్వ మీడియా వెల్లడించింది. 316 మీటర్ల పొడవుతో, 80 వేల టన్నుల బరువుతో నిర్మితమైన ఫుజియాన్ ఒక్క ప్రయాణంలో దాదాపు 50 యుద్ధ విమానాలను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంది. ఇది చైనా నౌకాదళానికి మూడో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కాగా, అత్యంత ఆధునిక సాంకేతికతతో కూడుకున్నవిగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా, అమెరికా నౌకాదళం వినియోగిస్తున్న సాంకేతికతను చైనా తొలిసారిగా ఈ నౌకలో ప్రవేశపెట్టడం విశేషం. ఇప్పటివరకు ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్న ఏకైక దేశం అమెరికా మాత్రమే. ఫుజియాన్ నౌకతో చైనా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన నావికాదళ శక్తిని గణనీయంగా పెంచుకుంటుందని రక్షణ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## చెరువులను కాపాడిన హైడ్రాకు ప్రజల అభినందనలు




హైదరాబాద్ : హైదరాబాద్‌లో చెరువుల రక్షణ, వరదకాలువల పరిరక్షణలో వేగంగా చర్యలు తీసుకుంటున్న హైడ్రాకు ప్రజలు ఎంతోసంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వర్షం వస్తే వరద ముప్పు తప్పని పరిస్థితి నెలకొనిన పలు కాలనీల ప్రజలు, ఇప్పుడు సమస్యల నుంచి బయటపడినందుకు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువులను కాపాడుతూ, అక్రమాలను తొలగించి, వరద విపత్తులను అడ్డుకుంటున్నందుకు పౌరులు శుక్రవారం ర్యాలీలు నిర్వహించి మద్దతు తెలిపారు. పలుచోట్ల ప్రజలు చేతపట్టిన ప్లకార్డులు చేసి హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. "చెరువును కాపాడారు, మా వర్షకాల భయాన్ని తొలగించారు, భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను నిలబెట్టారు" అంటూ వారు ప్రశంసలు కురిపించారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు ఇంత త్వరగా పరిష్కారం లభించడం తమకు ఊహకు అందలేదని, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన తీరు ఆదర్శప్రాయమని ప్రజలు అభిప్రాయపడ్డారు. బాగ్‌లింగంపల్లి శ్రీరాంనగర్ బస్తీ ప్రజలు గతంలో చిన్న వర్షం పడినా నడుం లోతు నీటిలో ఇళ్లకు చేరాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని తెలిపారు. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే నెలరోజుల్లో సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ముష్కిన్ చెరువును కూడా అభివృద్ధి పేరుతో నాశనం చేయడానికి జరిగిన ప్రయత్నాలను హైడ్రా అడ్డుకోవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ముష్కిన్ చెరువు పరిధిలో మట్టి పోసి బండ్ నిర్మించడంతో చెరువు ప్రవాహం నిలిచిపోవడంతో నీటి కాలుష్యం పెరిగి, జీవవైవిధ్యం తగ్గిపోయిన సంగతి తెలిసిందే. ఈ చెరువు 50ఎకరాల విస్తీర్ణంలో ఉండి, తరతరాలుగా మత్స్యకారుల జీవనాధారంగా కొనసాగేది. కానీ కాలుష్యం వల్ల చేపలు, నీటి నాణ్యత దెబ్బతింది. ప్రజలు ఫిర్యాదు చేయగానే హైడ్రా అధికారులు స్పందించి, పోసిన మట్టిని తొలగించి చెరువు పాత స్వరూపం తిరిగి పొందేలా చర్యలు తీసుకున్నారు. చెరువు సౌందర్యం, సజీవత్వం పునరుద్ధరించబడడంతో మత్స్యకారులు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. చెరువుల పరిరక్షణ, వరద ముప్పును తగ్గించే దిశగా హైడ్రా తీసుకుంటున్న చర్యలు నగర అభివృద్ధిలో కొత్త దిశను చూపుతున్నాయని పౌరసమాజం అభిప్రాయపడుతోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి నీటి వనరులను కాపాడే చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్వదేశీ ప్రతిజ్ఞతో జాతీయ గర్వాన్ని పునరుద్ఘాటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



- వందేమాతరం నినాదం హైదరాబాదు విమోచనకు జ్వాలను వెలిగించింది...

హైదరాబాద్ : హైదరాబాదు విమోచన యోధుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి శుక్రవారం "వందే మాతరం" నినాదం దేశభక్తిని మేల్కొలిపి, నిజాం పాలన నుంచి హైదరాబాదును విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఆ నినాదం జాతి గర్వాన్ని రెచ్చగొడి, స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులకు అపార ధైర్యం నింపిందని గుర్తుచేశారు. దేశమాత విమోచన కోసం అంకితభావంతో పోరాడిన వీరులందరికీ తల వంచి నివాళి అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ కే. లక్ష్మణ్, డీకే అరుణ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నట్టం రాంచందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కిషన్ రెడ్డి స్వదేశీ ప్రతిజ్ఞ స్వీకరించారు. స్వావలంబన, ఆత్మనిర్భర భారత్ భావజాలానికి కట్టుబడి ఉండాలని, దేశీయ ఉత్పత్తుల ప్రాధాన్యతను పెంపొందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక, సాంస్కృతిక స్వాతంత్ర్యం కోసం స్వదేశీ భావజాలం మరింతగా బలపడాలి అని పేర్కొన్న కిషన్ రెడ్డి, "ఆత్మనిర్భరత కేవలం ఆర్థిక విధానం కాదు, అది దేశభక్తి పట్ల మనకున్న బాధ్యత" అని అన్నారు.

## ఘనంగా హరిహరనాథ స్వామి దేవస్థానం రథోత్సవం



**గజ్వేల్ నవంబర్ 07 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శ్రీ హరిహరనాథ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం పూజలు హెూమం రథోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త నాయకం శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ సభ్యులు దాకిరెడ్డి బుచ్చిరెడ్డి ,రాజలింగం గౌడ్, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి ,కుమ్మరి ఆనంద్, మాచపురం మల్లయ్య, కూరాకుల మహేష్ ,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ తాళ్ల నవీన్ గౌడ్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి కిషోర్ ప్రజాపతి గ్రామ కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలు మంగలి స్వామి, గౌటి మహేష్, గౌటి శివ, మంగలి నరసింహులు మరియు గ్రామ పెద్దలు యువకులు యువజన సంఘాల నాయకులు ,వివిధ పార్టీ నాయకుల వారు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## జెడ్ పి హెచ్ ఎస్ లో సామూహిక వందేమాతర గీతాలాపన...

**చిన్న శంకరంపేట నవంబర్ 7( మన వార్త ప్రతినిధి)** యావత్ భారతాన్ని ఏకం చేసి ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతర గీతానికి గల ప్రాధాన్యతను



చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చిన్న శంకరంపేట మండల కేంద్రంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ మాట్లాడుతూ యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతర గీతం అని వారన్నారు, భారతదేశ సంస్కృతిని గతంలో మన భారతీయ నాయకులు స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని ఈ వందేమాతరం అనే గేయానికి ఇచ్చిన ప్రేరణను గుర్తు చేస్తూ ఇలాంటి ప్రేరణ భారత దేశ స్వాతంత్ర ఫలాలను ప్రతి భారతీయునికి నిజాయితీగా అందాలనేదే ప్రతి ఒక్కరం కోరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు రాజు, వినయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోగుల రాజు, ఎన్ఆర్ఐ చంద్రశేఖర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**-మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి...**

**-చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం...**

**మొయినాబాద్ : నవంబర్ 07: మన వార్త ప్రతినిధి** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలు, మత్తుపదార్థాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్



సీఐ పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, సెక్టార్ ఎస్సై కిషన్ సింగ్, ఎస్సై నయీముద్దీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు నిషేధిత మత్తుపదార్థములకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల మత్తులో యువత జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలై కొంతమంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా నేరుగా మెదడు, కేంద్రనాడి, వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపై దుష్ప్రభావాలు చూపుతాయని విద్యార్థులకు ఆయన సూచించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన వినియోగించిన చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కొత్త ఎత్తుగడలతో ఎవరు ఊహించిన విధంగా సైబర్ నేరగాలు పంజా విసురుతున్నారని డిజిటల్ అరెస్టు, ఆన్లైన్ పెట్టుబడులు, పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో ఆశచూపి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానిత లింకులను తెరవద్దని అపరిచితులకు ఓటీపీలు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వద్దని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతి పెళ్లికి టేకు మంచాలు అందజేత...

**-వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి...**

**ఇల్లంతకుంట,నవంబర్ 07 ( మన వార్త ప్రతినిధి )**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం



గ్రామంలో పేద కుటుంబానికి చెందిన వంగరీ శ్రీనివాస్-లలిత దంపతుల కుమార్తె "భార్గవి అజయ్" వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి శుక్రవారం 10 వేల రూపాయల విలువ గల టేకు మంచాలను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఎల్లప్పుడూ సహాయాలు అందిస్తూనే ఉంటానని,ప్రతి గ్రామంలో యువకులు,సేవా ప్రతినిధులు సమాచారం అందిస్తే,పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ కానుకల రూపంలో సహాయం అందిస్తానని తెలిపారు. ఈ పుణ్య శుభ సందర్భంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బొల్లారం ప్రసన్న కుమార్,అక్కెం నాగరాజ్,ఉత్కం వెంకటేష్,గజ్జల శ్రీనివాస్,బుర్ర రమేష్,బద్దం తిరుపతి రెడ్డి,కొత్త రాజ్ రెడ్డి,నల్ల ప్రభాకర్,గొల్లపెల్లి వేణు,అరుణ్,మహేందర్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిన యువ నాయకుడు షాపురం మాణిక్యం...

**-హర్షం వ్యక్తం చేసిన రెడ్డిపల్లి గ్రామస్తులు...**

**-గ్రామ అభివృద్ధి కీ నా వంతు సహకారం ఎల్లపుడు ఉంటుంది...**

**-గ్రామ యువ నాయకుడు షాపురం (రాజు) మాణిక్యం...**



**మొయినాబాద్ నవంబర్ 07:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మండలం లోని రెడ్డిపల్లి గ్రామంలో కొన్ని కాలనీలలో 12లక్షల సొంత



నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించిన గ్రామ యువ నాయకుడు షాపురం రాజు (మాణిక్యం). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ అభివృధి లో ఎల్లపుడు నా సహకారం ఉంటుందన్నారు. రోడ్డు బాగుంటే ఊరు బాగుంటుంది, ఊరు బాగుంటే ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. ముమ్ముందు మరిన్ని గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మామిడి శ్రీనివాస్ రెడ్డి, ,కుండె అంజయ్య,కాంత్ రెడ్డి, చిన్నయ్య సత్యనారాయణ రెడ్డి, మోర మల్లేష్ ,కుండె యాదగిరి, చిలుకూరి శ్రీశైలం,కుండె రాంచందర్, చాకలినర్సిములు,శంకరయ్య,కుండె గణేష్, కుండె సుధాకర్, షాపురం రాంచందర్, కావలి యాదగిరి, గడ్డం సామయ్య,సుజయ్య, పీ.సుధాకర్, ఇంద్రసేన రెడ్డి,గడ్డం రాములు, ఎర్ర బుచ్చయ్య, ఎర్ర వెంకటయ్య,చిలుకూరి రాములు, చిలుకూరి వెంకటేష్,యాదయ్య ,మొల్గారి మల్లేష్, మొల్గారి యాదయ్య, డప్పు శ్రీను, కత్తుల శంకరయ్య తదితర గ్రామ మహిళలు, యువకులు పాల్గొనారు.

## ఎగ్ డేలో విద్యార్థులకు పోషకాహార అవగాహన...

**-ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు సూచన...**

**ఇల్లంతకుంట,నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక




పాఠశాల ఎస్సీ కాలనీ (రైలు బడి)లో శుక్రవారం "ఎగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,ఆహారంలో గుడ్డు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. గుడ్డులో మాంసకృత్తులు,ప్రోటీన్,తొమ్మిది రకాల అత్యవసర అమినో ఆమ్లాలు,బి. కాంప్లెక్స్ విటమిన్లు,డి. విటమిన్,వివిధ ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల కణాల ఎదుగుదల,పనితీరు మెరుగవుతుందని వివరించారు. గుడ్డులోని పచ్చసొనలో ఉన్న ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించగలదని చెప్పారు. రోజుకు ఒక గుడ్డు తినే వారిలో పక్షవాతం ముప్పు 12 శాతం తగ్గుతుందని పరిశోధనలు వెల్లడించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఏఎన్ఎం రాజవ్వ,ఆశా కార్యకర్తలు లక్ష్మి,యేసుమని,తల్లిదండ్రులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి

**-గజ్వేల్ నియోజకవర్గసిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ...**

**గజ్వేల్ నవంబర్ 07 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ సాయి బాలాజీ పత్తి మిల్లులోసిసిఐ కేంద్రాన్ని పరిశీలించి పాత పద్ధతి ద్వారానే



పత్తి కొనుగోలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గసిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ అన్నారు. తేమ శాతం 8 నుంచి 12 వరక కొనుగోలు చేస్తామని చెప్తున్నప్పటికిఒక్కో పాయింట్ కు 81 రూపాయి చొప్పున తగ్గిస్తూ మద్దతు ధర కన్నా సుమారు 12 తేమ ఉన్న పత్తిని 7800కే ఖరీదు చేస్తున్నారు దీనివల్ల రైతు కనీస ప్రభుత్వ నిర్దేశిత ధర 8110కూడా పొందడం లేదు కాబట్టి తేమ శాతము 8 నుంచి 12 వరకు మద్దతు ధరలో కోత పెట్టొద్దనిఅ తర్వాత 12 నుంచి కనీసం 18 తేమశాతం వరకైనా కొనుగోలు చేయాలని రెండవది చాలామంది కౌలు రైతులు భూమి కౌలుకు తీసుకొని పత్తి పండిస్తున్నారు వారు సీసీఐ కేంద్రంలో అమ్ముకునే సందర్భంలో తప్పనిసరిగా భూ పట్టేదారు రావాలని అలాగే అతని వేలిముద్ర ఉంటే తప్ప పత్తి తీసుకోమని సిసిఐ పెట్టిన నిబంధన ఎత్తివేయాలిఎకరానికి గతంలో నిర్ణయించిన 12 క్వింటాళ్ల బదులు ఏడు క్వింటాలకు తగ్గించడానికి తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలి గతంలో వలె 12 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలి ఈ సంవత్సరం కురిసిన వర్షాల వల్ల రైతులు బాగా నష్టపోయినారు దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడుతుంటే దేశమే అభివృద్ధి చెందినట్లు కాదు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వము పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా పనిచేస్తుంది కార్పొరేట్లైనా ఆదానిలాంటి వారికి అనేక రాయితీలు ఇస్తూ రైతులనేమో ఈ విధంగా ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సమర్థంకాదు కాబట్టి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రైతుల న్యాయమైన ఈ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్లమెంట్ సభ్యులు కేంద్ర జౌళి శాఖ మంత్రి తో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యంగా గౌరవనీయులు ఎంపీ రఘునందన్ రావు గారు సీసీఐ కేంద్రాల ప్రారంభ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చొరవ తీసుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కొండ కింది పోచయ్య బొడ్ల సాయి వెంకట చారి దాసరియాదయ్య గూడరాజు చింతకింది కనకయ్య ఎండి షాదిక్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి...

**-రాజన్న సిరిసిల్ల టీఎస్.యు.టి.ఎఫ్ సమావేశం...**

**ఇల్లంతకుంట,నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా టీఎస్.యు.టి.ఎఫ్ శాఖ ఇల్లంతకుంట మండలంలోని శు



క్రవారం వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని,రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ దృష్టి సారించాలి అని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పర్కాల రవిందర్,జంగిటి రాజు అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, 23.08.2010 నాటి నియామకానికి మునుపు ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని సూచించారు. అలాగే,5 డీఏలను వెంటనే క్లియర్ చేయడం,2023 జూలై నుంచి పీఆర్సీ అమలు,సీపిఎస్ విధాన రద్దు,పెండింగ్ బిల్లుల చెల్లింపు,రిటైర్డ్ ఉపాధ్యాయుల బిల్లుల విడుదల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయ వేతనాలు 010 కింద చెల్లించడం,గురుకుల పాఠశాలల టైమ్‌టేబుల్ సవరించడం,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను హాస్టల్ నిర్వహణ నుండి మినహాయించి రెగ్యులర్ స్కేల్ ఇవ్వడం వంటి డిమాండ్లు వెల్లడించారు. సభలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజగం సురేష్,టీఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటగిరి లక్ష్మణ్,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో వందేమాతరం గీతాలాపన విజయవంతం



**గజ్వేల్ నవంబర్ 07 మన వార్త ప్రతినిధి** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఘనంగా వందేమాతరం గీతాలాపన నిర్వహించారు, ఈ సందర్భంగా సామాజిక సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేష్ బాబు,పలువురు నేతలు మాట్లాడుతూ భారత దేశం విదేశీ కబంధ హస్తాల నుండి విముక్తి కోసం దేశ ప్రజలను జాగృతం చేసే విధంగా దాదాపు 150 సంవత్సరాల క్రితం బంకిన్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం దేశ ప్రజలలో దేశభక్తిని పెంపొందించిందని నాటిస్ఫూర్తిని కొనసాగింపుగా వందేమాతరం గీతాలాపన నిర్వహించడం జరిగిందని, జాతీయ గీతం స్ఫూర్తిగా సమైక్యత భావంతో దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, యువత విద్యార్థులు వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రముఖులు,వ్యాపారస్తులు,హైందవ సోదరులు,వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు

# బ్రాహ్మణ వనభోజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి శంకర్ శర్మ



**గజ్వేల్ నవంబర్ 07 మన వార్త ప్రతినిధి** కార్తీక మాస బ్రాహ్మణ వనభోజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ శర్మ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ శర్మ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని ఈనెల 9 11 2025 అనగా ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు మర్కుక్ మండలం గణేష్ పల్లి వద్ద గంగు దివాకర్ రావు సంధ్య దంపతుల వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించే కార్తీక వనభోజనాలు, బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని, దాత్రి నారాయణ కళ్యాణం గాయత్రి మహిళా సంఘం గజ్వేల్ వారిచే నిర్వహించే లలిత సహస్ర పారాయణం సాంస్కృతి కార్యక్రమాలు అనంతరం, కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సమాజం కుటుంబ సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# పేదింటి యువతికి మెరుపుల ఫౌండేషన్ చేయూత...

**-తల్లి జ్ఞాపకార్థంగా పుస్తే మట్టెలు బహుకరించిన మెరుపుల వీరేందర్ గౌడ్...**



**సిద్దిపేట రూరల్,నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట రూరల్ చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ముదిరాజ్ అరిగే నరసవ్వ యాదగిరి దంపతుల ప్రథమ పుత్రిక వివాహానికై తల్లి మెరుపుల సరస్వతి జ్ఞాపకార్థంగా మెరుపుల వీరేందర్ గౌడ్ స్థాపించిన మెరుపుల సరస్వతి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తే మట్టెలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మెరుపుల వీరేందర్ గౌడ్ తండ్రి మెరుపుల నారా గౌడ్ కూడా ఈ సందర్భంగా యువతికి ఆశీస్సులు అందించారు.

# మా కాలనీలో వైన్స్ వద్దు అని మొరపెట్టుకుంటున్న జనం

**-నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్న కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు...**

**కీసర నవంబర్ 07 (మన వార్తా ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో మందు మహమ్మారి వద్దు బాబోయ్ అంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న




కాలనీవాసులు, అక్కడే పెట్టి తీరు తామంటున్నా వైన్స్ యాజమాన్యం, వివరాల్లోకి వెళ్తే నాగారం మున్సిపాలిటీ పరిధి సత్యనారాయణ కాలనీలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న వైన్స్ షాప్ కోసం అక్కడ ఒక షెడ్ నిర్మిస్తున్నారు. అక్కడ వైన్స్ పడుతుందని తెలుసుకున్న స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు,నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్ లో పిల్లలు ఆడవాళ్లు తిరిగే ప్రదేశంలో వైన్ షాపును ఏర్పాటు చేయడం వల్ల తమ కాలనీ నివాసులకు ఇబ్బంది జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రదేశంలో షెడ్డు నిర్మాణం జరుగుతుందని ఇక్కడి నుంచి అక్రమ షెడ్ ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులు ధర్జాగా అక్రమ నిర్మాణాలు చేస్తుంటే సంబంధిత అధికారులు ఎంచేస్తున్నారనేది అంతుచిక్కని ప్రశ్న? మున్సిపల్ నుంచి ప్రభుత్వానికి వచ్చే ఆదాయం సమకూర్చే విభాగంలోని టౌన్ ప్లానింగ్ ప్రథమ పాత్ర పోషిస్తుంటే... అక్రమ నిర్మాణాలతో ఖజానాకు గండిపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో అక్రమనిర్మాణాలపై ఎన్నోసార్లు కథనాల రూపంలో వార్తాలు ప్రచురించిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవరించడం ఎంతవరకు సమంజసం? అనీ కాలనీవాసులు ఈ అక్రమ నిర్మాణం పై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదే వైన్స్ కి వ్యతిరేకంగా ఈరోజు కాలనీవాసులు నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాజకీయ నాయకులు రోడ్డుపై బైఠాయించి వైన్స్ కి వ్యతిరేకంగా మున్సిపల్ అధికారులకు వైన్ షాప్ యాజమాన్యానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు సురేష్, మరియు ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో సత్యసాయి ట్రస్టు క్విజ్ పోటీలు

**గజ్వేల్ నవంబర్ 07 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రములోని ఆదర్శ పాఠశాలలో సత్యసాయి ట్రస్ట్ సిద్దిపేట జిల్లా మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో,పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్



అధ్యక్షతన క్విజ్ పోటీలు జరిగాయి. తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ క్విజ్ పోటీలలో భాగంగా 6 నుండి 10 తరగతుల విద్యార్థులను ఐదు గ్రూపు లుగా విభజించి, ఒక్కొక్క గ్రూపుకు నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, వాల్మీకి, వ్యాసుడు అని పేర్లు పెట్టి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి గ్రూపు సభ్యులు ఈ పోటీలో అన్నీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం , భావజాలం, విజ్ఞానపరమైన అంశాలపై ఆసక్తి పెరిగిందని సత్యసాయి ట్రస్టు వారిని అభినందించారు. తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ ఇతిహాసాలు, పురాణాలు, మతసామరస్యం, పుణ్యక్షేత్రాలు వంటి అంశాలపై విద్యార్థులకు మంచి పట్టు వచ్చిందని, ఎంతో ఆతృతతో ఆసక్తితో చదివారని, సత్యసాయి ట్రస్టు వారిని అభినందించారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని వారిని కోరారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, శివకృష్ణ, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నస్కల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం...




**నిజాంపేట నవంబర్ 7( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్, మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. వైద్య శిబిరంలో సుమారు 800 మంది వరకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వందేమాతర గీతం...

**చేగుంట నవంబర్ 7( మన వార్త ప్రతినిధి)**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో వందేమాతర గీతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వందేమాతరం రాసి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో వందేమాతర గేయాన్ని విద్యార్థులతో సహా ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది



ఆలపించారు. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి, ఎంఈఓ నీరజ లో మాట్లాడుతూ వందేమాతర గేయం భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో జాతీయ స్ఫూర్తిగా నింపిందని, అది రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మనమందరం గీతాలాపన చేయడం సంతోషమని వారన్నారు. వందేమాతరం వ్రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భారతదేశం ప్రపంచంలో భారతదేశం విశ్వ గురువుగా ఎదగడానికి అందరం ప్రయత్నం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వర్, రఘుపతి, చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేష్, మనోహర్ రావు, సురేందర్,రాధ, సరస్వతీ, శారద, శ్రీవాణి, రమాదేవి, రమా, రేఖ, భవాని, ఉమా, ఉమామహేశ్వరి, హిమా వర్ష, మౌనిక తదితరులు పాల్గొన్నారు

# చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించక బావిలో వేయడంతో కంపు కొడుతున్న చెత్త...



**నిజాంపేట నవంబర్ 7 ( మన వార్త ప్రతినిధి )**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సేంద్రియ ఎరువుల తయారీ లక్ష్యంతో నిర్మించిన డంపింగ్ యార్డ్ నిరుపయోగంగా మారింది. గ్రామంలో డంపింగ్ యార్డ్ ఉన్నప్పటికీ, చెత్తను మాత్రం రాంపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నటువంటి బావిలో బహిరంగంగా వేస్తున్నారు. ఈ బావి మూలమలుపు వద్ద మారింది. అలాగే నిత్యం రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ప్రమాదకరంగా మారిన బావిని చూసి భయాందోళన గురవుతున్నారు. ఆ బావిలోనే చెత్తాచెదారం వెయ్యడంతో ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్‌ను వినియోగించుకోకుండా, ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఆ బావి పూడ్చివేసేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు వేస్తున్నటువంటి చెత్తాచెదారని డంపింగ్ యార్డ్ తరలించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# నిజాంపేటలో అయ్యప్ప స్వాముల మాల ధారణ...



**నిజాంపేట నవంబర్ 7( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శుక్రవారం గురు స్వాములు రంజిత్ గౌడ్,జీడి యాదవ్,బాలయ్య,ల ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించారు. 45 రోజులపాటు అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అయ్యప్ప దీక్ష చేపడతామన్నారు. అనంతరం అయ్యప్ప ఇరుముడితో శబరిమలకు బయలుదేరుతామని తెలిపారు. ఆ అయ్యప్ప దయ గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్దపైడి నవీన్ రెడ్డి,నాయిని వెంకటేశం, కన్నెస్వామి మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు నవీన్ గౌడ్, ప్రణయ్ గౌడ్, ధనంజయ, నరేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు గౌడ్, మధు గౌడ్, గోపి గౌడ్, తదితరులు ఉన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ...

**-విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞాన పట్ల ఆసక్తి పెంపే లక్ష్యం ఎంఈఓ శ్రీనివాస్...**

**ఇల్లంతకుంట,నవంబర్ 7 ( మన వార్త ప్రతినిధి ):**విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించి,వారి భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెక్ ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2025 పోస్టర్




ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సి. హెచ్. శ్రీనివాస్ మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత లు ఆవిష్కరించారు. ఈ పోటీ 8, 9, 10వ తరగతి విద్యార్థులందరికీ నిర్వహించబడనుందని,7-11-2025న పాఠశాల స్థాయిలో పరీక్షలు జరగనున్నాయని వారు తెలిపారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు 21-11-2025న మండల స్థాయిలో,ఆ తర్వాత 28-11-2025న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కాబోతున్నారని వివరించారు. జిల్లాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని పేర్కొన్నారు. మండల కన్వీనర్ వి. మహేష్ చంద్ర మరియు కో-కన్వీనర్ పి. అనిల్ కుమార్ లు అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సైన్స్ ప్రతిభ పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. రమణారెడ్డి,ఎస్. మధుసూదన్ రావు,ఎం. లత,పి. స్వప్న,సి. హెచ్. వి. సరిత,ఫయాజ్ మొహమ్మద్,ఎస్. సుజాత దేవి పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అన్నప్రసాద వితరణ

**-అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న,అన్నం పరబ్రహ్మ స్వరూపం : రంగా శ్రీనివాసరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం...**

**మధిర,నవంబర్7( మన వార్త)**మధిర వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



లో భాగంగా శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదానకార్యక్రమానికి ఊటుకూరు వేణుగోపాలరావుగారు, దొడ్డ వెంకట నారాయణ కుమారుడు శ్రీ హర్ష వైభవ్, కుమార్తె బృందావైభవి, మన్నేపల్లి వీర వరప్రసాద్ మన్నేపల్లి శరత్ కుమార్ తుమ్మలపూడి వినయ్ కుమార్ తుమ్మలపూడి నవీన్ కుమార్ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్మోహన్ రావు,చారు గుండ్ల నరసింహమూర్తి, మిరియాల వెంకటరమణ గుప్తా,కాజా చక్రధర్ రావు, కొల్లా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు,పల్ల పోతు గోపాలకృష్ణమూర్తి గారు, నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, కోనా శ్రీనివాసరావు, జల్లా రాధాకృష్ణమూర్తి,కొత్త మాసు రామారావు, పెరుమాళ్ళ వెంకట సత్యనారాయణ, డోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి వందేమాతరం గీతం

**మధిర,నవంబర్ 7(మన వార్త):**స్వతంత్ర పోరాటంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా శుక్రవారం మధిర మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. వందేమాతరం స్మరణోత్సవాన్ని పురస్కరించుకొని మధిర తాహశిల్దార్ కార్యాలయంలో రాళ్ల బండి రాంబాబు,మధిర రూలర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో డి. మధు, మధిర మున్సిపల్ కార్యాలయంలో సంపత్ కుమార్,అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయాన్ని బంకిం చంద్ర ఛటర్జీ రసించారని తెలిపారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ దీనిని జాతీయ పాటగా స్వీకరించిందని జాతీయ గీతం (జనగణమన)తో సమానమైన హోదాను కల్పించిందన్నారు. ఈ వేడుకలు బంకించంద్ర చటర్జీ వారసత్వాన్ని గౌరవించడంతో పాటు, భవిష్యత్తు తరాలకు జాతీయ స్ఫూర్తిని అందించేందుకు దోహదపడతాయి అని అన్నారు.



## దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు

# అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7 (మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్,ఎస్సై సుమన్ కానిస్టేబుళ్ళు హుస్సేన్,అబ్బురాములు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత..

**-ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్...**

**ఇల్లంతకుంట,నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులో బిక్కవాగు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం,ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని పక్క సమాచారం అందడంతో గురువారం రాత్రి ఎస్సై సిరిసిల్ల అశోక్ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి అనంతరం ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి,డ్రైవర్ మరియు యజమానులైన కొందికప్పుల రాజు,కొందికప్పుల ప్రవీణ్ అనే ఇద్దరిపై కేసు నమోదు చేసి శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ కుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.




# ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్న పి.జే.ఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్వర్ రెడ్డి

**కల్వకుర్తి. నవంబర్ 7. మన వార్త ప్రతినిధి** అచ్చంపేట పట్టణానికి సంబంధించిన లింగం అనే వ్యక్తి అనారోగ్యంగా మృతిచెందడం జరిగింది, లింగయ్య చనిపోవడంతో తనఇద్దరుపిల్లలుఅనాధలుఅయ్యారు. ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతూ చదివించలేని స్థితిలో తల్లి కుటుంబ సభ్యులు ఉన్నారని తెలుసి ఈ విషయం తెలుసుకున్న పి.జే.ఆర్. గ్రూప్ అధినేత జగదీశ్వర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పిల్లలు చదువుతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ అచ్చంపేట పాఠశాలలో చదువు కుంటున్న మాధవ్. ఆదిత్య. ల నాన్న లింగం గత మూడు నెలల కింద చనిపోయారు. అట్టి పిల్లల చదువు కోసం తనవంతు సాయంగా గోదల్ పి జె ఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్ రెడ్డి 20,000మరియు శిశుమందిర్ పాఠశాల అభివృద్ధి కోసం 80,000 మొత్తం ఒక లక్ష రూపాయలువిరాళంగాఅందచేశారు,అలాగే వీరి ఉన్నత చదువుల కోసం మరియు పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇస్తాననిప్రకటించారు. చిన్నారులు మరియు వీరి తల్లి మేఘన ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలను పి.జే.ఆర్. అధినేత జగదీశ్వర్ దత్తత తీసుకోవటంపై అచ్చంపేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# వందేమాతరం గేయాలపన : హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 07 ( మన వార్త ప్రతినిధి )**దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి

**-వీ జగదీశ్వర్ గౌడ్...**

**-ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు, పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహనలి...**

**శేరిలింగంపల్లి నవంబర్ 7 (వాన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని ఇందిరానగర్ అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోహా కట్ల శేఖర్ రెడ్డి, మరియు సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇందిరానగర్ బస్తి ప్రజలకు, జనరల్ ఫిజిషన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, డెంటల్, వంటి వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వీ జగదీశ్వర్ గౌడ్, విచ్చేసి మెగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు, వీ జగదీశ్వర్ గౌడ్, కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం కాంగ్రెస్ పార్టీలో తనకు ఏలాంటి పదవులు లేనప్పటికీ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి, అంటూ అభినందించారు. ఈ సందర్భంగా కట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించి, వైద్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, అలాగే చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద బలహీన వర్గాలకు పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కల్పిస్తూ ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు ఉండే స్కీములనుహౌఅర్థమయ్యేలా వివరిస్తూ వారి బాధ్యతను మాతో పాటు కలిసి సేవా గుణంతో ముందుకు వచ్చినటువంటి చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి మరియు మదినగూడ సిద్ధార్థ హాస్పిటల్ వైద్య నిపుణులకు సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు, తదనంతరం ఇందిరానగర్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను కేక్ కట్ చేయించి, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, కురిటి వెంకట్రావు, శివరాత్రి యాదయ్య,యూత్ కాంగ్రెస్ చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, ఇందిరానగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు..




# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటి గ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 7 (మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం వందేమాతరం రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమంనిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ శ్రీమతి విద్యా చందన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.



# ప్రభుత్వ నిబంధనలు ఎక్సైజ్ శాఖ గైడ్ లైన్స్ ప్రకారమే వైన్ షాప్ నిర్వహిస్తున్నాం

**కీసర నవంబర్ 07 (మన వార్త ప్రతినిధి)**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేస్తున్నటువంటి మద్యం దుకాణంకి స్థానిక ప్రజల నుంచి అభ్యంతరం వచ్చిన సందర్భంగా వైన్స్ యజమానులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వైన్స్ టెండర్ డ్రాలో మా పేరు వచ్చిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్సైజ్ శాఖ ఇచ్చిన గైడ్లెట్కన్స్ ప్రకారమే వైన్ షాపును ఏర్పాటు చేస్తున్నామన్నారు. సత్యనారాయణ కాలనీలోని కాలనీ వాసులతో సంప్రదింపులు జరిపామన్నారు. కాలనీ నివాసులు మాకు కొన్ని షరతులు పెట్టారని వాటికి మేము అంగీకరించామని తెలిపారు. మేము ఏర్పాటు చేసే వైన్స్ కి మూడు వైపులా రోడ్డు ఉందని, దానిద్వారా ఈ యొక్క కాలనీ మెంబర్స్ కి ఇబ్బంది జరగదని, ట్రాఫిక్ జామ్ జరగకుండా నెట్ బ్యాగ్ తీసుకుని నిర్మాణం చేస్తున్నామని, వైన్స్ ముందు సెక్యూరిటీ గార్డ్ ని ఏర్పాటు చేస్తామని తద్వారా వాహనాలు రోడ్డుపై నిలవకుండా చూసుకోవచ్చు అని తెలిపారు. వైన్స్ షాప్ కి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తున్నామని, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే మేము తగు చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు మేము సహకరిస్తామని తెలపడం జరిగిందని వైన్స్ యజమానులు తెలిపారు.



# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

**-సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు...**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు...**

**-ఐడీఓసీలో సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ - 07 మన వార్త )**రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు(యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల(యూనిఫామ్స్) ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వస్త్ర ఉత్పత్తి పరిశీలన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కల్వకుర్తి. నవంబర్ 7. మన ప్రతినిధి** తలకొండపల్లి మండల కేంద్రములో ఇందిరమ్మ ఇళ్ళకుశంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు .మండల కేంద్రానికి చెందిన పోతుగంటి నిర్మల, వైఫ్ ఆఫ్ మహేష్ లకు రాష్ట్ర



ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ,, పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసారనీ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్మని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ అనంతరం మాజీ సర్పంచ్, రాష్ట్ర కిసాన్ ప్రధాన కార్యదర్శి, మోహన్ రెడ్డి,లబ్ధిదారులకు ప్రోసిండింగ్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీసేవ మల్లేష్, బోలో యాదగిరి, పోతుగంటి గణేష్, పోచారం గిరేందర్ రెడ్డి, పోతుగంటి మల్లేష్, పురుషోత్తం, పోతుగంటి సురేష్, మహేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్షసీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ – 07 (మన వార్త )**రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్



సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన...

**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**స్వాతంత్ర్య సమరయోధుడు బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతం రచించి, స్వాతంత్ర పోరాటంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు,ప్రజాప్రతినిధులు,ప్రజలు



ఒకేసారి సామూహిక గీతాలాపన చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునివ్వగా ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అధ్వర్యంలో సిబ్బంది,కార్మికులు వందేమాతరం గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, జే ఏ ఒ రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికర సంస్థను వినియోగించుకోవాలి

**రాజన్న సిరిసిల్ల నవంబర్ 07 (మన వార్త )** ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని, సమస్యలను శాంతియుతంగా మరియు త్వరితంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ




సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో న్యాయ సేవల దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ **Legal Services Authorities Act**, 1987 అమల్లోకి వచ్చిన రోజు సందర్భంగా, పేద మరియు వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంలో న్యాయ సేవా సంస్థల పాత్రను వివరించారు. ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 15100 ను సంప్రదించవచ్చని తెలిపారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రయోజనాల కోసం .చెక్కిళ్ళ మహేష్ గౌడ్, న్యాయవాది మరియు హైదరాబాద్ కి చెందిన వక్తలు. ఎం. వెంకట్ రెడ్డి, . బి. నాగార్జున్, శ్రీ. డాక్టర్ ఎంజివి సీతాపతి, . కె. నాగరాజు, . ఎస్. గమనం గార్ల సమన్వయంతో ఒక రోజు సెమినార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, క్లాస్ రూమ్ డైనమిక్స్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సాధికారత కోసం అధ్యయన నైపుణ్యాల సెషన్ గురించి వివరించారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు ప్రార్థనగా వందేమాతరం పాటను పాడారు. అదనపు ఎస్పీ..డి.చంద్రయ్య, ఆర్డీఓ .సిహెచ్.వెంకటేశ్వర్లు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, ఎంఈఓ. .డి.రఘుపతి, జి.పి. .కళ్యాణ్ చక్రవర్తి, పి.పి. .పి.శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీ.వై.శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు .సిహెచ్.భాస్కర్, .ఆడేపు వేణు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను తమ సలహాలతో ప్రోత్సహించారు..

## స్టేషన్ ఘనపూర్ బీసీ జేఏసీ కన్వీనర్ గా గట్టు రమేష్ గౌడ్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, నవంబర్ 7, మనవార్త** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి బీసీ జేఏసీ నాయకుల సమావేశం నియోజక వర్గ కేంద్రం గౌడ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమామేశానికి బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, గాండ్ల దేవెంజర్, జిల్లా నాయకులు గడ్డం రాజు, కన్నబోయిన రవి యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆదేశానుసారం, స్టేషన్గన్పూర్ నియోజకవర్గ స్థాయి కమిటిని ఎన్నుకోవటం జరిగింది. నియెజకవర్గ కన్వీనర్ గా గట్టు రమేష్ గౌడ్ ఎక్స్ పిఎసి చైర్మన్, కో కన్వీనర్ గా పెసరు సారయ్య ముదిరాజ్,అంబటి కిషన్ రాజు, పొన్న శ్రీనివాస్ జేఏసీ,గట్టు శ్రీను బంగ్లా,మేకల మల్లేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే రోజులు బీసీలకు విద్య ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధించేవరకు పోరాటం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.

# లక్ష్యంపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలి



**-మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి...**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్....**

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ – 07 ( మన వార్త ప్రతినిధి)**యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనో త్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడ పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం

**-ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్....**

**వేములవాడ నవంబర్ 07 ( మన వార్త మన వార్త ప్రతినిధి)**విద్యార్థుల్లో చైతన్యం, బాధ్యత పెంచే లక్ష్యంతో వేములవాడ



అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. వేములవాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ. వీర ప్రసాద్ మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది ఒక నేరపూరిత చర్య అని, దీనివల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని విద్యార్థులకు స్పష్టం చేశారు. ర్యాగింగ్‌లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి విద్యార్థి జీవితంపై, భవిష్యత్తుపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని వివరించారు. ర్యాగింగ్ అనేది శిక్షార్హమైన నేరం అని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ర్యాగింగ్ పట్ల ఉన్న అపోహలను తొలగించి, దాని దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడింది. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భయం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని కాలేజీ ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ర్యాగింగ్ రహిత క్యాంపస్ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం నాయకులు అరెస్టు...



**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**బీసీ సంక్షేమ సంఘం నాయకులను పోలిసులు ముందస్తు అరెస్టు చేశారు. బీసీ సంక్షేమ సంఘం ఇల్లంతకుంట మండలం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుట%శీ% కోసం తరలి వెళ్తున్న తరుణంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జిల్లా పర్యటన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి జంపాల రితీష్, ఉపాధ్యక్షులు తోడేటి మధుకర్ గౌడ్, కారింగుల రాజేందర్, కోశాధికారి చింతల కౌశిక్ , మురహరి రాజు, మేకల తిరుపతి, నల్లగొండ రాజు,గుండారపు సాయి, తోట రాజు, గడ్డి గోవర్ధన్, గైకోడి రాజు,గంధం రవీందర్, శ్రావణ్, హరికృష్ణ రమేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గేయాలపన



**-హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్....**

**రాజన్న సిరిసిల్ల నవంబర్ 07 ( మన వార్త ప్రతినిధి )**దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది. వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ , ఇన్స్పెక్టర్ లు రవి, నాగేశ్వరరావు , మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు,సాయి కిరణ్,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు..

## వందేమాతరం గీతం 150 ఏళ్ళు అయిన సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో గీతాలాపన

**-వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్...**



**వేములవాడ నవంబర్ 07 ( మన వార్త ప్రతినిధి )**వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల తో కలిసి ముకుమ్మడిగా గీతాలాపన చేయటం జరిగింది అని అనంతరం విద్యార్థుల కు పళ్ళు పంపిణీ చేయటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్సై.వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి అని, బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చింది అని. “వందే మాతరం” అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది అని,ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచింది అని. ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, కానిస్టేబుల్ లు వెంకటేష్, శ్రీనివాస్,సతీష్, ఆరిఫ్,రమేష్,లహరి ప్రియ, వినయ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం...



**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**కూతురు ఇంట్లోంచి వెళ్ళిపొందని తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికీ చెందిన అంబాల నిర్మల తో రాజుకు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక పాప జన్మించిన తరవాత అనారోగ్య కారణంగా పుట్టింట్లో నే వుంటుంది,మానసికంగా బాధపడుతూ వుండేది, ఈ నెల 05 న చెప్పకుండా ఇంట్లోనుంచి వెళ్ళిపోయింది. బంధువులను, చుట్టుప్రక్కల వారిని కుటుంబ సభ్యులు కనుక్కినగా నిర్మల ఆచూకీ లభ్యం కాలేదు. నిర్మల తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## టి స్యాట్, టి.యస్.జి .హెచ్.యం.ఎ ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ కాంపిటేషన్ పోటీల నిర్వహణ

**-జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ద్వితీయ స్థానం...**

**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):** టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు.మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు.మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సూరేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు,లక్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలను ప్రయోగశాలగా మార్చుకొని, సన్మార్గమున నడుచుకోవాలని కోరుతూ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేసినారు.




## సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు...




**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి):**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో ఈనెల 8 వ తేదీన సాయంత్రం ఊరేగింపు (శోభాయాత్ర) 9న ఉదయం నుండి సాయంత్రం వరకు హోమాలు, 10వ తేది కార్తీక సోమవారం రోజున ఉదయం 9: 22 గంటలకు సత్యసాయి బాబా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఏర్పాట్లు చేసుకున్నట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటుగా సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ తేదీన జరిగే శోభాయాత్ర గ్రీన్ మార్కెట్ రోడ్ లోని గన్ను ఉపేందర్ గృహం నుండి బయలుదేరి జమ్మికుంట పురవీధుల గుండ మెయిన్ రోడ్ బస్టాండ్, గాంధీచౌక్, కాలేజ్ రోడ్డు మీదుగా శోభాయాత్ర కొనసాగి సత్య సాయి మందిరం వద్దకు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సమితి కన్వీనర్ తెలిపారు.

## సెయింట్ థామస్ పాఠశాలలో స్పోర్ట్స్ డే..



**జమ్మికుంట, నవంబర్ 07( మన వార్త ప్రతినిధి)**విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని ట్రస్మా అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు అన్నారు. శుక్రవారం రోజున సెయింట్ థామస్ పాఠశాల నిర్వహించిన స్పోర్ట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం వల్ల చెడు మార్గాలకు దూరమవుతారని, తద్వారా బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చునన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ శరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించడం సెయింట్ థామస్ పాఠశాల ముందుంటుంది అని అన్నారు. ఎస్ జి ఎఫ్ క్రీడల్లో జమ్మికుంట మండల స్థాయి అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో నిలిచారు. వాలీబాల్ రెండో స్థానంలో నిలిచారు, రన్నింగ్ 800 మీటర్ రెండు స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో సెయింట్ థామస్ విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగో రోజూ బంగారం ధర తగ్గుముఖం

**న్యూఢిల్లీ,** దేశంలో బంగారం ధర కొంచెం.. కొంచెంగా అక్కరకొస్తోంది. గత మూడు రోజులుగా తగ్గుతూ వస్తున్నబంగారం ధరలు నేడు నాలుగో రోజు కూడా తగ్గాయి. దీపావళి తర్వాత నుంచి తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు నేడు వరుసగా నవంబర్ 7వ తేదీ శుక్రవారం కూడా తగ్గాయి.దీపావళికి 1,31,000 రూపాయలు పలికిన బంగారం ధర ఇప్పుడు, తులంపై దాదాపు 9 నుంచి 10వేలు తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల (999) స్వచ్ఛమైన బంగారం ధర గ్రాముకు రూ. 12,202 వద్ద ఉంది. ఇది నిన్నటి ధర రూ.12,257 కంటే రూ.55 తగ్గింది.అదేవిధంగా, ఆభరణాల తయారీలో ఎక్కువగా ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.11,188 వద్ద నడుస్తోంది. నిన్నటి కంటే రూ.47 తగ్గింది. ఇక, 18 క్యారెట్ల బంగారం ధర కూడా కాస్త తగ్గి, గ్రాముకు రూ.9,152 వద్ద ఉంది. ఇది రూ.41 మేర తగ్గింది.గమనిక: ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు %+ూ,ఎజూ%, తయారీ ఛార్జీలు అదనంగా ఉంటాయి. కచ్చితమైన, తుది ధర, వివరాల కోసం మీ నమ్మకమైన స్థానిక ఆభరణాల దుకాణాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. బంగారం ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. కావున కొనేటప్పుడు ధరల్లో మార్పులు సర్వసాధారణం,



## పీఎఫ్ అకౌంట్ ఉంటే చాలు...




**-రూ. 7.50 లక్షల బెనిఫిట్...**

**-పైసా ప్రీమియం కట్టకుండానే బీమా!**

**న్యూఢిల్లీ,** ప్రైవేట్ రంగంలో పనిచేసే దాదాపు ప్రతి ఒక్కరికీ ఈపీఎఫ్ అకౌంట్ ఉంటుందని చెప్పొచ్చు. ఇక్కడ మీ జీతం నుంచి కంపెనీ నెలనెలా ఈపీఎఫ్, ఈపీఎస్ అకౌంట్లోకి జమ చేస్తుంది. అయితే ఇక్కడే చాలా మందికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్న విషయంపై అవగాహన లేదు. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే గరిష్ఠంగా రూ. 7.5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే.. ఈ బీమా ప్రయోజనం సదరు సభ్యుడి కుటుంబానికి అందుతుంది.మీరు ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేస్తున్నట్లయితే.. ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ గురించి అవగాహన ఉండే ఉంటుంది. ఇది కేంద్ర ప్రభుత్వం ఆఫర్ చేస్తున్న గొప్ప సామాజిక భద్రతా పథకం. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దీనిని నిర్వహిస్తుంటుంది. ఇక్కడ కంపెనీ యాజమాన్యం.. ప్రతి నెలా ఉద్యోగి జీతం నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లోకి మళ్లిస్తుంది. ఇదే సమయంలో సదరు కంపెనీ కూడా 12 శాతంలో 8 శాతానికిపైగా ఎంప్లాయిస్ పెన్షన్ స్కీంలో మిగతా 3 శాతానికిపైగా పీఎఫ్ అకౌంట్లో జమ చేస్తుంది. ఇక.. ఈ మొత్తంలో ఉద్యోగి తాత్కాలిక అవసరాల కోసం, రిటైర్మెంట్ తర్వాత పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చన్న సంగతి తెలిసిందే.అయితే ఇక్కడ చాలా మందికి పీఎఫ్ అకౌంట్‌తో ఇన్సూరెన్స్ ఉంటుందన్న విషయంపై అవగాహన లేకపోవచ్చు. ఈపీఎఫ్ఓ కింద ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్.. ప్రైవేట్ రంగ ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలుస్తుంది. ఇక్కడ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే.. ఆ ఉద్యోగి చట్టపర వారసులు/కుటుంబ సభ్యులు/నామినీలు ఏకమొత్తంగా బీమా ప్రయోజనం పొందుతారు.ఈడీఎల్ఐ అనేది.. ఈపీఎఫ్ఓ సభ్యులు అందరికీ వర్తించే ఒక ఉచిత బీమా పథకం. ఇక్కడ ఉద్యోగి ప్రత్యేకంగా పైసా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. యజమాని దీనికి కాంట్రిబ్యూట్ చేస్తారు. ఈ పథకం కింద కనీస బీమా ప్రయోజనం రూ. 2.50 లక్షలుగా ఉండగా.. గరిష్ఠంగా రూ. 7.50 లక్షలు వర్తిస్తుంది. అంతకుమించొద్దు. ఉద్యోగి చివరి 12 నెలల సగటు నెలవారీ జీతానికి 35 రెట్లు ఎక్కువగా ఈ ఇన్సూరెన్స్ మొత్తం ఉంటుంది. ఇక్కడ గరిష్ఠ సగటు నెలవారీ జీతం మాత్రం రూ. 15 వేలుగానే ఉంది. ఇటీవల కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ.. సవరణలు చేయడంలో.. కఠిన నిబంధనల కారణంగా ఈ ప్రయోజనం కోల్పోతున్న వారికి ఊరట ఇచ్చిందని చెప్పొచ్చు.కొత్త నిబంధనలతో.. సర్వీసులో చేరి సంవత్సరం కూడా పని చేయకుముందే మరణించినప్పటికీ.. రూ. 50 వేల కనీస జీవిత బీమా ప్రయోజనం వర్తిస్తుంది. ఇంకా మరణించిన సభ్యుడి లాస్ట్ కాంట్రిబ్యూషన్ అందిన 6 నెలల్లోపు మరణించినా.. బీమా బెనిఫిట్ పొందొచ్చు. రెండు ఉద్యోగాల మధ్య 2 నెలల వరకు విరామం ఉన్నా.. ఇప్పుడు నిరంతర సేవగానే పరిగణిస్తారు. దీంతో అధిక బీమా ప్రయోజనం పొందేందుకు అర్హత కల్పిస్తుంది. గతంలో ఇక్కడ బీమా వర్తించేది కాదు.ఎలా క్లెయిమ్ చేయాలి?మరణించిన సభ్యుడి నామినీ ఈడీఎల్ఐ ప్రయోజనం పొందేందుకు ఆఫ్‌లైన్ విధానం అందుబాటులో ఉంది. ముందుగా ఫారం 5 IF ను నింపాలి. మైనర్స్ తరపున సంరక్షకులు నింపాలి. నింపిన ఫారంను ఉద్యోగి చివరిగా పనిచేసిన సంస్థ యజమాని ద్వారా ధ్రువీకరించాలి. సదరు దరఖాస్తును అవసరమైన డాక్యుమెంట్లతో (డెత్ సర్టిఫికెట్ వంటివి) ప్రాంతీయ ఈపీఎఫ్ కమిషనర్ ఆఫీసులో సబ్మిట్ చేయాలి. క్లెయిమ్ పరిష్కరించి.. 20 రోజుల్లోపు లబ్ధిదారుడి బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు వేస్తారు.

## పేటీఎం లావాదేవీలకు గోల్డ్ సర్ప్రైజ్!




**న్యూఢిల్లీ,**డిజిటల్ చెల్లింపు వేదిక పేటీఎం తన వినియోగదారుల కోసం చాలా ఆకర్షణీయమైన పథకాన్ని ప్రారంభించింది. యాప్ ద్వారా చేసే లావాదేవీలపై బంగారం కాయిన్స్ సంపాదించే అవకాశం ఇప్పుడు వారికి ఉంటుంది. పేటీఎం యాజమాన్యంలోని వన్97 కమ్యూనికేషన్స్ గురువారం తన లాయల్టీ పాయింట్లను డిజిటల్ బంగారంగా మార్చుకోవచ్చని ప్రకటించింది. స్మార్ట్ అసిస్టెంట్లను కలిగి ఉన్న తన ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కొత్త వెర్షన్‌ను కూడా కంపెనీ ప్రారంభించింది.%ఖ్ఖువ్ఎ% వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ.. Paytm ýË #û•d P2P (వ్యక్తి నుండి వ్యక్తికి), యూపీఐ చెల్లింపులు ఇప్పుడు “గోల్డ్”గా మారాయని అన్నారు. అంటే ప్రతిసారీ వినియోగదారుడు డబ్బు పంపినప్పుడు లేదా యాప్ ద్వారా చెల్లింపు చేసినప్పుడు వారికి గోల్డ్ పాయింట్లు రివార్డ్‌గా అందుతాయి. ఈ పాయింట్లను తరువాత డిజిటల్ గోల్డ్‌గా మార్చవచ్చు. “Paytmలో ప్రతి చెల్లింపు ఇప్పుడు బంగారం సంపాదించడానికి ఒక మార్గం ఉంది. మరే ఇతర యాప్ ఈ స్థాయి రివార్డులను అందించదు. మీరు ఎంత బంగారం సంపాదించవచ్చనే దానికి పరిమితి లేదు” అని విజయ్ శేఖర్ శర్మ అన్నారు.బంగారం మార్పిడి రూ.15 నుండి ప్రారంభం:15 రూపాయల విలువైన తర్వాత వినియోగదారులు తమ పాయింట్లను బంగారంగా మార్చుకోవచ్చని కంపెనీ పేర్కొంది. అంటే వినియోగదారు చెల్లింపు లేదా కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాలో బంగారు పాయింట్లు జోడిస్తారు. వాటిని తరువాత రీడీమ్ చేసుకోవచ్చు. పేటీఎం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జుగల్ తివారీ మాట్లాడుతూ, వినియోగదారులు ప్రతి రూ.100 ఖర్చుకు ఒక గోల్డ్ పాయింట్ సంపాదిస్తారని అన్నారు. రూపే కార్డు ఉపయోగించి చెల్లింపు చేస్తే పాయింట్లు రెట్టింపు అవుతాయి. రూ.1 విలువైన డిజిటల్ బంగారం కోసం 100 గోల్డ్ కాయిన్లను రీడీమ్ చేసుకోవచ్చు.

# పంత్ వచ్చేశాడు




**న్యూఢిల్లీ,**వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ భారత జట్టులోకి పునరాగమనం చేశాడు. దక్షిణాఫ్రికాతో రెండు టెస్టల సిరీస్‌కు బుధవారం ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో పంత్‌కు చోటు కల్పించారు. అయితే సుదీర్ఘకాలంగా జట్టులోకి రావాలని చూస్తున్న పేసర్ మహ్మద్ షమికి నిరాశే మిగిలింది. ఈ నేపథ్యంలో 35 ఏళ్ల షమి కెరీర్ ముగిసినట్టేనని భావిస్తున్నారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ 14నుంచి కోల్‌కతాలో జరగనుంది. ఈ టెస్ట్ సిరీసకు ఎన్. జగదీశన్ స్థానంలో పంత్‌కు చోటు దక్కింది. అంతేకాదు రిషభ్‌ను వైస్-కెప్టెన్‌గానూ నియమించారు. భుజం గాయంనుంచి కోలుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప కూడా సఫారీలతో టెస్ట్ సిరీసకు జట్టులోకి వచ్చాడు. స్పిన్ విభాగం బాధ్యతలను జడేజా, అక్షర్, కుల్దీప్, సుందర్ పంచుకోనున్నారు. కాగా..బుమ్రా, సిరాజ్, ఆకాశ్‌దీపలతో పేస్ బౌలింగ్ బలంగా ఉంది. భారత టెస్ట్ జట్టు: గిల్ (కెప్టెన్), పంత్ (వైస్-కెప్టెన్), జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, పడిక్కళ్, జురెల్, జడేజా, సుందర్, బుమ్రా, అక్షర్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్దీప్, ఆకాశ్‌దీప. భారత్ 'ఎ' కెప్టెన్ తిలక్ వర్మ దక్షిణాఫ్రికా 'ఎ'తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత్ 'ఎ' జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మను కెప్టెన్‌గా ప్రకటించారు. ఈ మ్యాచ్‌లు ఈనెల 13, 16, 19 తేదీల్లో రాజ్‌కోట్‌లో జరగనున్నాయి.షమికి ఇక కష్టమేనా?ఇటీవల మూడు రంజీ మ్యాచ్‌ల్లో బెంగాల్ తరపున 15 వికెట్లతో రాణించిన పేసర్ షమిని సెలెక్టర్లు జట్టు ఎంపికలో పరిగణనలోకి తీసుకోలేదు. కానీ సుదీర్ఘ స్పెల్స్ వేయాల్సిన టెస్ట్‌లకు అతడి శరీరం సహకరించదేమోనన్న అభిప్రాయంలో సెలెక్టర్లు ఉన్నట్టు తెలిసింది. అలాగే తన ఫిట్‌నెస్ గురించి తాజా సమాచారం తెలియజేయాల్సిన బాధ్యత తనది కాదని ఇటీవల షమి వ్యాఖ్యానించడం ప్రతికూలంగా మారినట్టు భావిస్తున్నారు

# కోట్లలో సంపాదిస్తున్న మహిళా క్రికెటర్లు..




న్యూఢిల్లీ : నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత మహిళా జట్టు ఈ ఘనత సాధించడం విశేషం. ఈ విజయం కారణంగా మహిళా క్రికెటర్ల వ్యాల్యూ, వారి ఆదాయం అమాంతం పెరిగాయి. గత మూడేళ్లుగా మహిళా క్రికెటర్ల ఆదాయం గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణం, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తీసుకున్న కీలక నిర్ణయమే. మహిళా క్రికెటర్లకు ఇప్పుడు నాలుగు ప్రధాన మార్గాల ద్వారా కోట్లలో డబ్బు ఎలా వస్తుందో తెలుసుకుందాం.బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్, యాన్యువల్ రిటైనర్ ఫీజు...భారత మహిళా క్రికెటర్ల ఆర్థిక స్థిరత్వానికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రధాన ఆధారం. 2022లో బీసీసీఐ తీసుకున్న సమాన వేతనం అనే చారిత్రక నిర్ణయం తర్వాత వీరి ఆదాయం అమాంతం పెరిగింది. ఈ కాంట్రాక్ట్ నిర్మాణం ప్రకారం ప్లేయర్లను వారి ప్రదర్శన, అంతర్జాతీయ క్రికెట్‌లో భాగస్వామ్యం ఆధారంగా మూడు గ్రేడ్‌లుగా వర్గీకరిస్తారు. గ్రేడ్-ఏలో ఉన్న ఆటగాళ్లకు రూ.50 లక్షలు, గ్రేడ్-బీకి రూ.30 లక్షలు, గ్రేడ్-సీకి రూ.10 లక్షల చొప్పున వార్షిక రిటైనర్ ఫీజు లభిస్తుంది. ప్రస్తుతం వైస్-కెప్టెన్ స్మృతి మంధాన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి సీనియర్ ఆటగాళ్లు అత్యధిక రెమ్యునరేషన్ పొందే గ్రేడ్-ఏలో ఉన్నారు.పురుష క్రికెటర్లకు సమానమైన మ్యాచ్ ఫీజు...యాన్యువల్ రిటైనర్ ఫీజుతో పాటు మహిళా క్రికెటర్లు ప్రతి మ్యాచ్‌కి పురుషుల జట్టుకు సమానంగా మ్యాచ్ ఫీజు అందుకుంటారు. టెస్టు క్రికెట్ ఆడటానికి రూ.15 లక్షలు, ప్రతి వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు, ప్రతి అంతర్జాతీయ %ు%20 మ్యాచ్ కి రూ.3 లక్షలు చెల్లిస్తారు. ప్లేయింగ్ ఎలెవన్ లో ఉన్న ప్రతి క్రీడాకారిణికి పూర్తి మ్యాచ్ ఫీజు లభిస్తుంది. జట్టులో ఉండి, ఆడే అవకాశం లభించని బ్యాచ్ ప్లేయర్లకు కూడా 50% మ్యాచ్ ఫీజును చెల్లించడం బీసీసీఐ పాలసీలోని ముఖ్య అంశం. ఈ సమాన వేతన నిర్మాణం దేశీయ క్రికెట్‌కు కూడా వర్తిస్తుంది.ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా వేలం ఆదాయం...ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా ఫ్రాంచైజీ లీగ్‌లలో ఒకటిగా ఎదిగింది. ఇది మహిళా క్రికెటర్ల ఆదాయంలో గణనీయమైన వాటాను అందిస్తుంది. డబ్ల్యూపీఎల్ వేలంలో ఆటగాళ్లకు కనీస బేస్ ప్రైజ్ రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అత్యధికంగా డిమాండ్ ఉన్న క్రీడాకారిణులకు కోట్లలో ఆదాయం లభిస్తుంది. ఉదాహరణకు, స్మృతి మంధాన అత్యధికంగా రూ.3.50 కోట్ల సాలరీని, రిచా ఘోష్ రూ.2.75 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.2.5 కోట్ల వరకు ప్రతి సీజన్‌లో తమ ఫ్రాంచైజీల నుంచి పొందుతున్నారు. ఈ మొత్తం వారి వార్షిక రిటైనర్ కాంట్రాక్ట్‌కు అదనం.ఎండార్స్‌మెంట్లు, నికర విలువ జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై భారత మహిళా జట్టు సాధిస్తున్న విజయాల కారణంగా, క్రీడాకారిణుల మార్కెట్ వ్యాల్యూ కూడా పెరిగింది. ఇది వారికి కమర్షియల్ ఎండార్స్‌మెంట్ల రూపంలో భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి టాప్ క్రికెటర్లు బ్రాండ్‌లకు ప్రచారం చేస్తూ.. ఒక్కొక్కరు ప్రకటనల ద్వారా అదనంగా సుమారు రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. ఈ ఎండార్స్‌మెంట్ ఫీజులు వారి మొత్తం నికర విలువను వేగంగా పెంచుతున్నాయి, తద్వారా వారు కేవలం క్రికెట్ ఆదాయంపైనే కాకుండా, తమ కమర్షియల్ ఇమేజ్‌పైనా ఆధారపడగలుగుతున్నారు.

# వీడ్కోలు వార్తలకు చెక్...

## -ఐపీఎల్‌కు రెడీ అవుతున్న ధోనీ..!




న్యూఢిల్లీ : ఐపీఎల్ అభిమానులకు గుడ్‌న్యూస్. వచ్చే సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనే వార్తలకు ఎండ్‌కార్డ్ పడింది. ఫ్రాంచైజీ క్రికెట్‌లో రారాజుగా వెలుగొందుతున్న మహీ భాయ్ మరో సీజన్‌కు సన్నద్ధమవుతున్నాడు. శరీరం సహకరిస్తే మరో సీజన్ ఆడుతానని ఇదివరకే ప్రకటించిన ధోనీ.. మరోమారు పసుపు జెర్సీతో స్టేడియాలను దద్దరిల్లేలా చేయనున్నాడు. అవును.. ధోనీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని క్రిక్‌బజ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ పంచుకున్నాడు. మీరు విన్నది నిజమే. ఐపీఎల్ 19వ సీజన్‌లో ధోనీ ఆడుతున్నాడు అని ఆయన తెలిపాడు.భారత కెప్టెన్‌గానే కాకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తనదైన ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన ధోనీ.. వీడ్కోలు వార్తలకు చెక్ పెట్టాడు. మరో సీజన్‌కు నేను రెడీ అంటూ తనపై కొండంత ప్రేమ కురిపిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ సీఎస్కే ఫ్యాన్స్‌ను సంబురాల్లో ముంచెత్తాడీ వెటరన్. శుక్రవారం 'క్రిక్‌బజ్'తో మాట్లాడిన సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ అమితానందంతో ఈ విషయాన్ని బహిర్గతం చేశాడు.'వచ్చే సీజన్‌లో ఆడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని ధోనీ మాతో చెప్పాడు. అతడి నిర్ణయం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. అనుభవజ్ఞుడైన ధోనీ యువతరానికి మార్గనిర్దేశనం చేయడంలో కీలకం కానున్నాడు' అని విశ్వనాథన్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా సంజూ శాంసన్ (%ుఖఅయబ ుఖఎంశీఅ%)ను రాజస్థాన్ రాయల్స్ నుంచి కొనడంపై గురించి చర్చలు జరుగుతున్నాయని విశ్వనాథన్ తెలిపాడు. నవంబర్ 10, 11వ తేదీల్లో సీఎస్కే యాజమాన్యం, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో ధోనీ సమావేశం అవుతాడని సమాచారం. సీఎస్కే భవిష్యత్ గురించి.. వేలంలో కొనాల్సిన ఆటగాళ్ల గురించి చర్చించే అవకాశముందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.234 మ్యాచ్‌లు.. 4,865 పరుగులు...పద్దెనిమిదో ఎడిషన్ ముందు కెప్టెన్సీ వదులుకున్న ధోనీ.. సీజన్ మధ్యలో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఎడమచేతి బొటనవేలి గాయంతో టోర్నీకి దూరమయ్యాడు. దాంతో, మళ్లీ సీఎస్కే సారథ్యాన్ని చేపట్టిన తాల.. కుర్రాళ్లో ఆత్మవిశ్వాసం నింపుతూ జట్టులో స్ఫూర్తి రగిలించాడు. ఈ సీజన్‌లో ఫినిషర్‌గానూ రాణించిన ధోనీ.. 13 ఇన్నింగ్స్‌ల్లో 196 రన్స్ కొట్టాడు. ఇప్పటివరకూ ఎల్లో జెర్సీతో 234 మ్యాచ్‌లు ఆడిన ధోనీ.. 4,865 పరుగులు సాధించాడు. ఏకంగా ఐదు పర్యాయాలు (2010, 2011, 2018, 2021, 2023) సీఎస్కేను ఐపీఎల్ విజేతగా నిలిపాడు.

# భారత పేసర్ల ధాటికి కుప్పకూలిన సఫారీలు..!



న్యూఢిల్లీ : రెండో అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో ధ్రువ్ జురెల్(132 నాటౌట్) శతకంతో కోలుకున్న టీమిండియాను పేసర్లు గట్టెక్కించారు. ప్రసిధ్ కృష్ణ(3-35), ఆకాశ్ దీప్(2-28)లు నిప్పులు చెరగగా దక్షిణాఫ్రికాను 221కే ఆలౌట్ చేసి టీమిండియా ఆ తర్వాత భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండోరోజు ఆట ముగిసే సరికి ఓపెనర్ కేఎల్ రాహుల్( 26 నాటౌట్), నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్‌లు క్రీజులో ఉన్నారు. 3 వికెట్ల నష్టానికి 73 రుగులు చేసిన పంత్ బృందం ఆధిక్యం 112 పరుగులకు చేరింది.సంచలన ఆటతో మొదటి అనధికారిక టెస్టును హస్తగతం చేసుకున్న భారత ఏ జట్టు రెండో మ్యాచ్‌లోనూ పటిష్ట స్థితిలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైనా.. ధ్రువ్ జురెల్(132 నాటౌట్) సూపర్ సెంచరీతో ఆదుకోగా.. భారత పేసర్లు వికెట్ల వేటతో సఫారీలను హడలెత్తించారు. ప్రసిధ్ కృష్ణ(3-35), ఆకాశ్ దీప్(2-28)లు చెలరేగగా.. సీనియర్ టీమ్ సారథి తెంబా బవుమా(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. టాపార్డర్ కుప్పకూలినా కెప్టెన్ ఎంజే అకెర్‌మన్(134) టీమిండియా పేసర్లను దీటుగా ఎదుర్కొని అద్భుత శతకంతో రాణించాడు. కానీ, అతడికి సహకారం అందించేవారు కరువవ్వడంతో 221కే ఆలౌటయ్యింది.జురెల్ ఒంటరి పోరాటంతో తొలి ఇన్నింగ్స్‌లో సఫారీ పేసర్ టియాన్ వాన్ వురేన్ (4-54) ధాటికి భారత ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేశారు. భారీ స్కోర్లు చేస్తారనుకుంటే కేఎల్ రాహల్(19), కెప్టెన్ రిషభ్ పంత్(24)లు నిరాశపరచగా.. జట్టును గట్టెక్కించే బాధ్యతను భుజాన వేసుకున్న జురెల్ గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. 119-6తో ఆలౌట్ అంచున నిలిచిన జట్టు ఆపద్బాంధవుడి పాత్ర పోషించిన జురెల్ టెయిలెండర్లు కుల్దీప్ యాదవ్(20), మహమ్మద్ సిరాజ్(15)లతో విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే ప్రసిధ్ కృష్ణ(0)ను ఔట్ చేసిన వురేన్ 255 వద్ద భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# పాక్‌పై భారత్ విజయం




ముంబై : పాకిస్థాన్‌పై రెండు రన్స్ తేడాతో నెగ్గింది ఇండియా. హాంగ్‌కాంగ్ సిక్సెస్ టోర్నీలో దినేశ్ కార్తీక్ నేతృత్వంలోని భారత జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో విజయాన్ని నమోదు చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఆరు ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 రన్స్ చేసింది. ఇండియన్ టీమ్‌లో ఓపెనర్ రాబిన్ ఊతప్ప అత్యధికంగా 28 రన్స్ చేశాడు. 11 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో అతను ఆ స్కోరు చేశాడు. తొలి వికెట్‌కు ఊతప్ప, భారత్ చిప్లి 42 రన్స్ జోడించారు. దినేశ్ కార్తీక్ ఆరు బంతుల్లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 17 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.87 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్.. 24 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది. అయితే మూడు ఓవర్లు వేసిన సమయంలో వర్షం వచ్చింది. దీంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మూడు ఓవర్లలో పాక్ వికెట్ నష్టానికి 31 రన్స్ చేసింది. అయితే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం పాక్ రెండు పరుగులు వెనుకబడి ఉండిపోయింది. దీంతో బారత్ రెండు పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసింది. పూల్ సీలో పాకిస్థాన్ ఓ మ్యాచ్‌లో విజయాన్ని సాధించగా, మరో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. ఇక శనివారం ఆ గ్రూపులో కువైట్‌తో ఇండియన్ టీమ్ తలపడనున్నది.

# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క..





హైదరాబాద్: టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది

# 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' ట్రైలర్ విడుదల




హైదరాబాద్: ఇండియన్ పాపులర్ వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ 3తో రాబోతున్న విషయం తెలిసిందే. ప్రైమ్ వీడియో వేదికగా నవంబర్ 21 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది. అయితే తాజాగా ఈ వెబ్ సిరీస్‌కి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా విడుదలై అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు సృష్టించింది. ఇప్పుడు ఇదే వెబ్ సిరీస్‌కి పార్ట్ 3 రాబోతుంది. మొదటి రెండు సీజన్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ & డీకే ఈ సీజన్‌కి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో పాతాళ్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ చిత్రం నార్త్ ఈస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది.

# SSMB29 నుంచి సడన్ సర్‌ప్రైజ్..



–పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్...

హైదరాబాద్: దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి మరియు సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం **SSMB** 29 (వర్కింగ్ టైటిల్). ఈ సినిమా గురించి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో రాజమౌళి సడన్‌గా ఓ బిగ్ ట్రీట్ ఇచ్చారు. నవంబర్ 15న జరగబోయే 'గ్లోబ్ ట్రాటర్' అనే భారీ ఈవెంట్‌కు ముందు మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ విలన్ పాత్ర పోషిస్తున్నట్లు లుక్ చూస్తే తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా భారీ ఈవెంట్ జరుగబోతుంది. ఈ వేడుకలోనే మూవీకి సంబంధించిన విశేషలతో పాటు టైటిల్‌ను రివీల్ చేయబోతున్నాడు దర్శకుడు రాజమౌళి.

# రామ్‌చరణ్ 'చికిరి చికిరి' ఫస్ట్ సింగిల్ రిలీజ్!




హైదరాబాద్ : టాలీవుడ్ అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తున్న చిత్రం పెద్ది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. వృద్ధి సినిమాస్ నిర్మిస్తుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' పాటను విడుదల చేసింది చిత్రయూనిట్. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ పాట ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన కత్రినాకైఫ్




హైదరాబాద్ : బాలీవుడ్ స్టార్ కపుల్స్ కత్రినాకైఫ్ –విక్కీ కౌషల్ గుడ్‌న్యూస్ చెప్పారు. పెండ్లైన నాలుగేండ్లకు తల్లిదండ్రులయ్యారు. కత్రినా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఈ స్టార్ జంట సోషల్ మీడియా ద్వారా శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విక్కీ కౌశల్ %–% కత్రినా కైఫ్.. 2021 డిసెంబర్ 9న రాజస్థాన్‌లో వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఇక ఈ ఏడాది సెప్టెంబర్ 23న తాము తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఈ జంట ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను కత్రినా తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. 'ఆనందం నిండిన హృదయాలతో మా జీవితంలోని కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాం' అంటూ ప్రకటించింది. ఇప్పుడు పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు, నెటిజన్లు, సెలబ్రిటీలు.. కత్రినా–విక్కీ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com